ప్రజాశక్తి

మంగళవారం 24 సెప్టెంబర్ 2024   8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేట కేర్ అండ్ షేర్ పాఠశాలలో నష్ట గణన నమోదుకు బారులు తీరిన వరద బాధితులు

పోలీసుల దౌర్జన్యాలు... నష్ట గణన నమోదుకు అష్టకష్టాలు

వరద బాధితుల పరిస్థితి దుర్భరం

వరదల తల్లడిల్లిన బాధితులు ఇప్పుడిప్పుడే కోలుకుంటుండగా, తాజాగా పోలీసుల దౌర్జన్యాలు, నష్టగణన నమోదులో అష్టకష్టాలతో మరింతగా తల్లడిల్లిపోతున్నారు. ముంపునకు గురైన తమను బాధితులుగా గర్తించాలని ఆందోళనకు దిగిన వారిపై పోలీసులు దౌర్జన్యం చేయడంతో విజయవాడ కుమ్మరిపేటలో ఉద్రిక్తత నెలకొంది. బాధితులపైనే పోలీసులు ప్రతాపం చూపడం తీవ్ర విమర్శలకు దారితీసింది. మరోవైపు నష్టగణన నమోదుకు, అభ్యంతరాలకు సోమవారం చివరి రోజు కావడంతో నమోదు కేంద్రాల వద్ద బాధితులు బారులు తీరారు. వందలాది మంది పిల్లాపాపలతో నమోదు కేంద్రాలకు వచ్చిన వారు గంటలతరబడి క్యూలో వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో నమోదు గడువును పెంచాలనే డిమాండ్ వినిపిస్తోంది.

(పూర్తి వివరాలు మెయిన్, లోపలి పేజీల్లో)

విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటరులో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న మహిళలు; బాధితులతో వాగ్వాదానికి దిగిన పోలీసులు

నష్ట గణనలో లోపాలు సరిదిద్ది నమోదు గడువు పెంచాలి : సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ : వరద బాధితుల నమోదులో లోపాలు సరిదిద్దాలని, అందరి పేర్లు నమోదు చేయాలని, ఎన్యుమరేషన్ గడువు మరో ఐదు రోజులు పెంచాలని, ఎన్యుమరేషన్‌కు ముందస్తు సమచారం ఇవ్వాలని, ఎన్యుమరేషన్ పూర్తయిన వారికి వెంటనే సహాయం అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, విజయవాడ సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు డిమాండ్ చేశారు. ఎన్యూమరేషన్ జరిగే ప్రాంతాల్లోని ప్రజలకు ఒకరోజు ముందుగానే సమాచారం ఇవ్వాలని, ఎన్యూమరేషన్ సమయంలో పనులకు వెళ్లిన ప్రజలు ఇళ్ల వద్ద లేకపోవడంతో డోర్‌లాక్ అని రిపోర్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఆధార్ కార్డు లింకుతో ఎన్యుమరేషన్ (నష్టగణన) చేయటం వల్ల అద్దెదారులను అధికారులు సరిగా గుర్తించలేదని పేర్కొన్నారు. బుడమేరు, కృష్ణానది వరద బాధితులకు 23 రోజులు గడిచినా, ఇప్పటివరకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందలేదని వారు పేర్కొన్నారు. పేర్ల నమోదులో ఏర్పడిన గందరగోళం ఇంకా కొనసాగుతోందని పేర్కొన్నారు. జాబితాల ద్వారా సమాచారం ఇవ్వడంలోనూ లోపాలు జరుగుతున్నాయని తెలిపారు. తమ పేర్లు నమోదయ్యాయో లేదో తెలియక బాధితులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. పేర్లు నమోదు కాని వారు ఎందుకు నమోదు కాలేదో తెలియక కంగారుపడుతున్నారని పేర్కొన్నారు. ఈనెల 22, 23 తేదీల్లో పేర్లు నమోదు చేసుకోవాలని అధికారుల ప్రకటించినా, ప్రక్రియ పూర్తికాలేదని, సచివాలయాల వద్ద తీవ్ర గందరగోళం నెలకొందని పేర్కొన్నారు. బాధితులు ప్రభుత్వం కనీసం రూ.50 వేలకు తగ్గకుండా ఆర్థిక సహాయం ఇవ్వాలని, ఇతర రూపాల్లో అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఇందుకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని, నమోదైన వారికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

గురుకుల పాఠశాల బాలిక మృతి

నందిగామ ఆస్పత్రి వద్ద కుటుంబ సభ్యులు ఆందోళన

ప్రజాశక్తి- నందిగామ : చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలోని గురుకుల పాఠశాలలో ఎనిమిదోవ తరగతి విద్యార్థి కస్తాలా అపర్ణ మృతిపై కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. మృతురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... అపర్ణకు ఈనెల 8 నుండి అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ విషయం అధ్యాపకులకు తెలియజేయగా మందులు ఇచ్చి సరిపుచ్చారు. ఆమె అనారోగ్యంతోనే తరగతులకు హాజరవుతున్నా ఎవరూ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారు. కుటుంబ సభ్యులకు కూడా సమాచారం ఇవ్వలేదు. ఆరోగ్యం క్షీణించడంతో సోమవారం ఉదయం నందిగామలోని దేవినేని వెంకటరమణ సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ వైద్యశాల)కు అధ్యాపకులు తీసుకువచ్చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారని వైద్యులు సూచించారు. ఈలోగానే అపర్ణ మరణించింది. దీంతో నందిగామ ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగి అధ్యాపకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహించిన అధ్యాపకులను తక్షణమే విధులను తొలగించాలని విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి : ఎస్ఎఫ్ఐ

అపర్ణ కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి బంధువులు, విద్యార్థులు సోమవారం రాత్రి నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ , సీఐటీయూ నాయకులు గోపాల్ మాట్లాడుతూ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.



రూ.175.54 కోట్ల బ్యాంకింగ్ సేవలు

- 3,136 ఖాతాల దరఖాస్తులు పరిష్కారం
- రూ.164.95 కోట్లు రీషెడ్యూల్
- కొత్తగా రూ.10.59 కోట్ల రుణాలు మంజూరు
- కలెక్టర్ డాక్టర్ జి.సృజన వెల్లడి

ప్రజాశక్తి - విజయవాడ : ముంపు ప్రభావిత ప్రజల అవసరాలను దష్టిలో ఉంచుకొని బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామనిజిల్లా కలెక్టర్ డా. జి.సజన సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాలుగు రోజుల్లో మొత్తం 3,136 ఖాతాలకు సంబంధించి రూ. 175.54 కోట్ల విలువైన బ్యాంకింగ్ సేవలు అందించినట్లు తెలిపారు. 2,145 రుణ ఖాతాలకు సంబంధించి రూ. 164.95 కోట్లకు రీషెడ్యూలింగ్ చేశామని తెలిపారు. జరిగిందన్నారు. ఇప్పటివరకు కొత్తగా 991 ఖాతాలకు రూ.10.59 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో 424 ఖాతాలకు రూ.1.05 కోట్ల మేర వినియోగ రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. సోమవారం ఒక్కరోజే 245 ఖాతాలకు సంబంధించి రూ.16.72 కోట్ల మేర రుణాలను రీషెడ్యూలింగ్ చేయడంతో పాటు కొత్తగా 151 ఖాతాలకు రూ.1.33 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు వివరించారు. ఇందులో 114 ఖాతాలకు రూ.28 లక్షల మేర వినియోగ రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. బాధిత ప్రజలకు భరోసా కల్పించేందుకు ముందుకొచ్చిన బ్యాంకుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సజన సూచించారు.

49.17 శాతం క్లైయిమ్‌ల పరిష్కారం

భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన, దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలు వంటి ఆస్తులకు సంబంధించిన బీమా క్లైయిమ్‌లను త్వరగా పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు మోటారు వాహనాలకు సంబంధించి 11,046 క్లైయిమ్‌లు రిజిస్టర్ కాగా 5,399 సెటిల్‌మెంట్ అయినట్లు తెలిపారు. అలాగే నాన్ మోటార్ కేటగిరీలో 1,343 క్లైయిమ్‌లు రిజిస్టర్ కాగా వీటిలో 693 సెటిల్‌మెంట్ అయినట్లు వివరించారు. మొత్తంమీద 49.17 శాతం క్లైయిమ్‌ల సెటిల్‌మెంట్ జరిగినట్లు తెలిపారు. అలాగే ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్, ఏసీ మెకానిక్ తదితర సేవలు పొందేందుకు 59,629 మంది అర్బన్ కంపెనీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని, ఇప్పటివరకు నికరంగా మొత్తం 5,841 సర్వీస్ రిక్వెస్టులు నమోదయ్యాయని, వీటిలో 95.6 శాతం మేర అంటే 5,603 విజ్ఞప్తులకు సేవలందించడం పూర్తయిందని కలెక్టర్ సజన వివరిందారు.

డిపిఒ అరుణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లా పంచాయతీ అధికారిణిగా డాక్టర్ జె అరుణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని డిపిఒ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆమెను పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అరుణ మీడియాతో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులను సమన్వయం చేసుకుని పంచాయతీల అభివద్ధికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

అభ్యంతరాల నమోదు స్వీకరణ పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం కండ్రిక, శాంతినగర్, అయోధ్య నగర్, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో వరద బాధితుల నష్ట గణన నమోదులో వచ్చిన అభ్యంతరాలను పరిశీలించారు. వరద ప్రభావితమైన ప్రాంతాలలో గల సచివాలయాన్ని సందర్శించి, సచివాలయంలో సిబ్బంది అభ్యంతరాల నమోదు చేస్తున్న పనితీరును పరిశీలించారు. ఈపర్యటనలో విఎంసి అసిస్టెంట్ శుభం నోఖ్వాల్ పాల్గొన్నారు.

వరద బాధిత భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

డిఆర్‌ఒ, కార్మిక శాఖ అధికారులకు సిఐటియు వినతి

ప్రజాశక్తి - విజయవాడ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నగరంలోని విజయవాడ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన వినతిపత్రం సమర్పించారు. కార్మిక శాఖ అధికారులు బి.కిషోర్ కుమార్, పి.మహేశ్వరరెడ్డికి కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు తదితరులు వినతి పత్రం సమర్పించారు.

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేత

వరదల వలన నష్టపోయిన భావన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ సోమవారం కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ, విజయవాడలోని మూడు నగర కమిటీ ఆధ్వర్యాన డిఆర్‌ఒ వి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కలెక్టరేట్లో జరిగిన 'సమస్యల పరిష్కార వేదిక'లో వినతిపత్రం అందించి కార్మికులను సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల్లో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 14 మండలాలు వరద తాకిడికి గురయ్యాయని, దీంతో కార్మికులు చాలా ఇబ్బందికి గురయ్యారని, తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఈ నేపథ్యంలో బాధితులైన భవన నిర్మాణ కార్మికులకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని, వత్తి పనిముట్లు, కిట్లను సంక్షేమ బోర్డు ద్వారా ఇవ్వాలని కోరారు. ౹్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇప్పించి ఆదుకోవాలని, ఇసుకను అందుబాటులోకి తెచ్చి కార్మికులకు పని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నష్టపోయిన పరికరాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు, యూనియన్ నాయకులు ఎం.బాబురావు, బి.గోవిందు, బి.సుబ్బారెడ్డి, బి.బెనర్జీ, వి.బి.రాజు, కళానగర్ కొండ, రామాంజనేయులు పాల్గొన్నారు

డిఆర్‌ఒకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు పిల్లి నరసింహారావు, ఎ.వెంకటేశ్వరరావు

కార్మిక శాఖ అధికారికి వినతిపత్రం అందిస్తున్న నేతలు

అర్జీల పరిష్కారంలో స్పష్టత ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి – విజయవాడ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యతతో అర్జీదారులు సంతప్తి చెందేలా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.సజన అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సృజన, జెసి నిధి మీనా, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ రజనీ కుమారి లతో కలిసి మొత్తం 111 అర్జీలు స్వీకరించారు.

స్వర్ణాంధ్ర-2047 మిషన్‌లో భాగస్వాములుకండి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఆర్థిక, సామాజిక అభివద్ధితో పాటు వాతావరణ సుస్థిరతపై దష్టిసారిస్తూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారత్‌కు ఓ పెద్ద వద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించే ప్రణాళిక అని.. నవంబర్ 1న ఈ పత్రాన్ని ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోందని.. ఈ బహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.సజన ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డా. జి.సజన.. సీపీవో వై.శ్రీలతతో కలిసి స్వర్ణాంధ్ర ఏ 2047 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాల నుంచి సూచనలు, సలహాలు, స్పందనను తీసుకోవడం జరుగుతోందన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రజలు తమ ఫీడ్‌బ్యాక్‌ను అందించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు. అధిక విలువ కలిగిన వ్యవసాయ, ఆహార శుద్ధి పవర్ హౌస్‌గా మార్చడం, స్థిరమైన వద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ, సుస్థిర ప్రభుత్వం–డిజిటల్ సూపరిపాలన, వాతావరణ ప్రాధాన్యతగా అభివద్ధి విధానం, సాంకేతికతతో కూడిన అందుబాటులో వైద్యం, నైపుణ్యం పెంపుదల తదితర అంశాలు ప్రాధాన్యతగా దార్శనిక పత్రం రూపొందుతోందని వివరించారు. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, వ్యాపార, వాణిజ్య అసోసియేషన్ల కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

వరద బాధిత ఫోటోగ్రాఫర్లకు చేయూత

ప్రజాశక్తి - విజయవాడ : బుడమేరు వరద కారణంగా నష్టపోయిన ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లకు అసోసియేషన్ అండగా ఉంటుందని అధ్యక్షులు కమ్మిలి రవికుమార్ అన్నారు. సోమవారం గాంధీ నగరంలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వరద కారణంగా నష్టపోయిన ఫోటోగ్రాఫర్లకు వీడియో గ్రాఫర్లకు బియ్యం నిత్యావసర వస్తువులు వంట సామగ్రి అందచేశారు. ఈకార్యక్రమంలో విపిపిడబ్ల్యూ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, నగర , రాష్ట్ర అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ఎపి ఫోటో అకాడమీ ప్రధాన కార్యదర్శి కె .సుధాకర్ రెడ్డి, దాతలు తదితరులు పాల్గొన్నారు.

20 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : 3వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 20 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపిన చోదకులను సోమవారం స్థానిక రైల్వే కోర్ట్ లో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ఆర్.వి.శర్మ 20 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

వరద బాధితులకు దుప్పట్లు, చీరలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : బుడమేరు వరద బాధితులకు గీతం యూనివర్సిటీ పూర్వపు విద్యార్థులు (1985–89 బీటెక్) 200 కుటుంబాలకు సోమవారం చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. రైల్వే మెయిల్ గార్డు వి.చంద్రయ్య చొరవతో విద్యార్థుల ఆర్థిక సహకారంతో రూ.175 లక్షల విలువైన బియ్యం, నోటు పుస్తకాలు తదితర వస్తువులను పంపిణీ చేశారు.

106 ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 106 ఫిర్యాదులను స్వీకరించారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ కార్యక్రమంలో డిసిపిలు గౌతమీ శాలి, కే.ఎం. మహేశ్వర రాజు, ఎం. కష్ణమూర్తి నాయుడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి బాధితుల నుండి వివిధ సమస్యలకు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించారు.

విఎంసిలో 9 ఫిర్యాదులు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ ప్రథమ కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 9 ఫిర్యాదులు అందినట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఫిర్యాదును శఖాధిపతులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

25న నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ : జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 25న అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.సజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలు, కరపత్రాలను కలెక్టర్ సృజన.. డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎల్‌ఏటీవో డా. జె.ఉషారాణి, ఆర్‌బీఎస్‌కే పీవో డా. మాధవి నాయుడు, డీసీహెచ్ఎస్ డా. బీసీకే నాయక్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

26, 27 తేదీల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 'మానవ అక్రమ రవాణా' అంశంపై రెండు రోజులపాటు సదస్సు నిర్వహించనున్నామని రాష్ట్ర మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్‌లో ఈనెల 26, 27 తేదీల్లో నిర్వహించే ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు.

మహారాజశ్రీ నూజివీడు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.NO.75/2016 in O.S. NO.76/13 of SCJ, Mangalagiri
Between:
Smt. Gottumukkala Naga Manjula .... డిక్రీ హోల్డర్
AND
Smt. Gottumukkala Lakshmi & 2 others ... జడ్జిమెంట్ డెటార్స్

వేలం నోటీసు

ఎన్‌టిఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కవులూరు గ్రామము, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ చెందిన జడ్జిమెంట్ డెటార్స్‌కు చెందినటువంటి ఆర్.ఎస్.నెం.398/3 నందు గల య.1-96 సెంట్ల భూమి ఈ క్రింది ఉదహరించిన షెడ్యూలు ఆస్తి కోర్టు సమక్షములో వేలం కావలసియున్నది. **షెడ్యూలు:** ఎన్‌టిఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కవులూరు గ్రామములో ఆర్.ఎస్.నెం.398/3లో య.1-96 సెంట్ల భూమికి **హద్దులు: తూర్పు:** చిగురుపాటి కృష్ణారావు గారి భూమి, **దక్షిణం:** చిగురుపాటి నాగరాజు గారి భూమి, **పడమర:** భోగినేని కోటేశ్వరరావు గారి భూమి, **ఉత్తరం:** జోగిరాల సుధాకర్‌రావు గారి భూమి., ఈ.సి. దాఖలా తాడేపల్లి పిఏసిఎస్ నం దు తనఖాకు లోబడి సదరు షెడ్యూలు ఆస్తిని కోర్టు వారు ది.22-10-2024 తేదీ ఉ.గం.10.30 ని.లకు కోర్టు వారి ఎదుట వేలం నిర్వహించబడును. కొనుగోలు చేయదలచినవారు ది.22-10-2024 తేదీన జరుగు వేలంలో కోర్టు వారి నిబంధనలకు లోబడి పాడుకోవచ్చును. కనుక యావన్మందికి తెలియజేయటమైనది.
డిహెచ్ఆర్ విలువ: రూ.15 లక్షలు
అమీనా విలువ: రూ.16 లక్షలు
మార్కెట్ విలువ: రూ.20 లక్షలు
/// శ్రీ కోర్టు వారి అనుమతితో ///
వేలం తేది: 22-10-2024
బి. సాంబశివరావు, పి. దుర్గారావు
అడ్వకేట్స్
నూజివీడు. సెల్: 9000437767
నూజివీడు ది.23-9-2024

CHANGE OF NAME

I, **CHOKKAM SEETHA RAMA KRISHNA** (Old Name) **S/o LAKSHMANA RAO,** Resident of D.NO-2-57, Tummalapalem, Ibrahimpatnam Mandal, NTR District-521241 I have changed My Name as **CHOKKAM SITA RAMA KRISHNA** (New Name) **S/o LAKSHMANA RAO**. Here after my Name is known as **CHOKKAM SITA RAMA KRISHNA** (New Name), **S/o LAKSHMANA RAO**.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, నందిగామ
ఓ.యస్. నెం.306/2019
బిట్వీన్
ఎలిశెల సామ్రాజ్యం మరియు ఇతరులు .... వాది
మరియు
ఎలిశెల వెంకటేశ్వర్లు మరియు ఇతరులు. ....ప్రతివాదులు
టు : ప్రతివాది నెం.1
ఎలిశెల వెంకటేశ్వర్లు, తండ్రి: లేటు వీరాస్వామి, హిందు, వయస్సు: 65 సం.లు, బెల్లం కొండూరు పాలెం గ్రామం, పెనుగంచిప్రోలు మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా.
నా క్లయింటు పైనెంబరు దావాలో పైప్రతివాదికి న్యాయస్థానం ద్వారానోటీసులు పంపినను, సదరు 1వప్రతివాది సమను అందుకోకుండా బుద్ధిపూర్వకంగా న్యాయస్థానమునకు హాజరు కావటం లేదు. 1వ ప్రతివాది హాజరు నిమిత్తం ది. 30.09.2024 వ తేదీన పై దావా వాయిదా అయివున్నది. కావున పైన తెలిపిన 1వ ప్రతివాది ది. 30.09.2024 న ఉదయం 10.30 గంటలకు పైన్యాయస్థానమునందు ప్రత్యక్షముగా గాని లేదా న్యాయవాది ద్వారా గానిహాజరై తమ ఆక్షేపణలను తెలుపు కోవలెను. లేనియెడల దావాపరోక్షముగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ.30.09.2024.
ఇట్లు,
బి. కరుణేంద్రరావు, అడ్వకేట్,
ఎన్.ఎస్.యం. స్కూల్ రోడ్, పటమట,
విజయవాడ, **విజయవాడ-520 010**
తేది.20.09.2024. **సెల్ నెం.9391277454**

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రామిశెట్టి వెంకటేశ్వర్లు** S/o: (లేటు) **రామిశెట్టి ఆంజనేయులు,** వయస్సు : 27సం||లు, నివాసం : పెనుగొలను గ్రామం, గంపలగూడెం మండలం, యన్.టి.ఆర్ జిల్లా, జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
<u>షెడ్యూలు ఆస్తి</u> : యన్.టి.ఆర్ జిల్లా, తిరువూరు సబ్.డి. గంపలగూడెం మండలం, పెనుగొలను గ్రామపంచాయితీ ఇలాకా పెనుగొలను రెవిన్యూ గ్రామములోని నాకు వున్నటువంటి ఆర్.యస్. నెం.287/2 దాఖలా, **డాక్యుమెంట్ నెం. 9231/2024** ప్రతిఫలరహితములగా నీకు సంక్రమింపజేస్తున్న 240 చ||గ|| లకు సరియైన 200.64 చ||మీ||ల ఆర్‌సిసి డాబా ఇల్లు వగైరాలు గల నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు : పంచాయితీ సిసి రోడ్డు, దక్షిణము: దేవర ముత్తయ్య గారి ఖాళీ నివేశన స్థలము, పడమర: అనంత ప్రసాద్ మరియు అనంత వెంకటేశ్వర్లు గారల నివాస గృహాలు, ఉత్తరము : గుంతా నాగేశ్వరరావు గారి నివాస గృహం
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ఆటల పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి ఆటల పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం కే బాల కోటేశ్వరి ప్రారంభించారు. ఈ పోటీలకు మండల నుండి వివిధ పాఠశాలల నుండి 300 మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 17, అండర్ 14 విభాగంలో కబడ్డీ, చెస్, వాలీబాల్ బ్యాడ్మింటన్, ఖోఖో, యోగాలలో పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు. అదేవిధంగా మంగళవారం బాలికలకు నిర్వహిస్తామని, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ మునగాల ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు జల్లూరి భరత్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ శ్రీకాంత్, ఏ భాను ప్రకాష్, జి వీరకుమార్, ప్రైవేట్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు మెమోంటోలు అందిస్తున్న దృశ్యం

ముగిసిన విజిలెన్స్ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ గుడ్లవల్లేరు శాఖ వారి ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణ్ రావు సోమవారం తెలిపారు. ఇందులో భాగంగా డాక్టర్ ఎన్ గోపాల్ నాయక్, మెడికల్ ఆఫీసర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుడ్లవల్లేరు ముఖ్యఅతిథిగా విచ్చేసి తమ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ రోజా, బీ ధనలక్ష్మి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పిహెచ్సి గుడ్లవల్లేరులో పాల్గొ న్నారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలను మెమెంటో ప్రశంసాపత్రం బహుకరించి ప్రోత్సహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణ్ రావు తో పాటు ఐపీఏ గుడ్లవల్లేరు శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ పి.రవిషా, వైస్ ప్రెసిడెంట్ కే పరిమళ, సెక్రటరీ ఎ.సాయి దాత్రి పాల్గొన్నారు.

వరద బాధితులకు వంట పాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పాత ఎడ్ల లంక పల్లెపాలెంలో వరద బాధితులకు నియోజకవర్గ విద్య కుటుంబం ఆధ్వర్యంలో 400 కుటుంబాల వారికి వంట పాత్రలు పంపిణీ కార్యక్రమం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రావు, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు విచ్చేసి వారి చేతుల మీదుగా బాధితులకు వంట సామాగ్రి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పిలుపుమేరకు దాదాపు 30 లక్షల విరాళాల సేకరించి నియోజకవర్గం లో 2600 మంది బాధ్యత కుటుంబాలకు సహాయం చేసిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు స్ఫూర్తి కలిగించార నీ శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కేవీఎం రామదాసు, అన్నపరెడ్డి పిచ్చయ్య, వీ శ్రీనివాసరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు, డెమక్రటిక్ పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీఎస్ పెరుమాళ్ళు, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మేడా బాబ్జి, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి హెచ్ నాగప్రసాద్, గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం పాల్గొన్నారు

బాధితులకు వంటపాత్రలు అందిస్తున్న దృశ్యం

అవనిగడ్డ సబ్‌జైలు తనిఖీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ సబ్ జైలును జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీనియర్ సివిల్ జడ్జి బాబు నాయక్ తో కలిసి సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఖైదీ లను పలకరించి వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు గదులు వంటశాల ఆవరణ జైలు ప్రాంగణంలో పచ్చదనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని వివాదాలకు తావు లేకుండా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు. ఈ సందర్భంగా సబ్ జైల్ రికార్డులు పరిశీలించారు.ు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార కమిటీ కార్యదర్శి ఏ రామకష్ణయ్య, అవనిగడ్డ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి అరుణాసారిక

కెయులో ఉపాధి అవకాశాలపై శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబర్ 23 నుండి అక్టోబర్ 4వ తేదీ వరకు ఉద్యోగ ఉపాధి అవకాశాల శిక్షణా తరగతులు జరగనున్నాయని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ విజయకుమారి తెలియజేశారు. అంతేకాకుండా వచ్చే నెలలో టిసిఎస్ వంటి బహుళ జాతి సంస్థల నుండి ఉద్యోగ నోటిఫికేషన్లు రానున్నాయనీ,విద్యార్థులకు జావా, పైతాన్ వంటి వాటిలో కోడింగ్ తరగతులు కూడా వర్సిటీ తరపునుండి విద్యార్థులకు ఎటువంటి ఖర్చు లేకుండా ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.టాలెంట్ షైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ 10 రోజుల పాటు ఇంజనీరింగ్ లోని ఈసీఈ, సిఎస్ఈ విద్యార్థులతో పాటు ఎంసీఏ విద్యార్థులకు కూడా ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన ఆప్టిట్యూడ్, రీజనింగ్ వంటి శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. సోమవారం ప్రారంభమైన తరగతులలో భాగంగా ఆ సంస్థ సీఈవో వేణు మొదటి సెషన్ ప్రారంభించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల శిక్షణ ప్రాముఖ్యతను, మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య వైకే సుందర కష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

గుడివాడలో వైద్యశిబిరం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

కంకిపాడులో...

ప్రజాశక్తి - గుడివాడ : సమాజ ఉన్నతికి అహర్నిశలు శ్రమిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న సఫాయి మిత్ర సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. అక్టోబర్ 2వ తేది వరకు హాస్పటల్లో సఫాయి మిత్రా సురక్ష వైద్య శిబిరం కొనసాగుతుందని హాస్పటల్ సూపరింటెండెంట్ ఇందిరాదేవి తెలిపారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పేద్దు శ్రీకాంత్, యార్లగడ్డ సుధారాణి, పోలాసి ఉమయ్య, బిజెపి పటణాధ్యక్షుడు యర్రపోతు అర్జున్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత ఆరోగ్య పరీక్షలు సోమవారం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న కంకిపాడు ప్రభుత్వాసుపత్రి మాజీ చైర్మన్ యలమంచిలి కిషోర్ బాబు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కోసం అనునిత్యం పారిశుధ్య కార్మికులు దుమ్ము, ధూళి, చెత్తా చెదారం, మురుగు నీటితో కూడిన వాతావరణంలో పని చేస్తుండటం వలన వివిధ వ్యాధులు, రుగ్మతలకు లోనయ్యే అవకాశాలు ఎక్కువని వస్తాయన్నారు. ఈ శిబిరం ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా. సంజయ్ మంత్ర, ప్రత్యేక వైద్యులు డా. తేజస్విని , డా.ఇబ్రహీం, డా. ధనూషా, డా. కపాలిన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంకి చెందిన షేక్ బాజి (38) పోలవరం కాలువలో మునిగి చనిపోవడాన్ని సోమవారం ఆత్కూరు పోలీసులు గుర్తించారు. ఆటో నడుపుకునే షేక్ బాజీ మద్యానికి బానిసై అప్పుల పాలయ్యాడు. ఆటో వాయిదాలు కూడా సరిగ్గా చెల్లించక పోవడంతో ఫైనాన్స్ వారు ఆటోని తీసుకుపోయారు. మృతుడు శనివారం బాగా మద్యం సేవించి ఇంటికి రావడంతో, ఏ పనికీ వెళ్ళకుండా ఇలా తాగేసి తిరిగితే కుటుంబం ఎలా గడవాలని భార్య నిలదీయడంతో ఆమెపై గొడవపడి అర్ధరాత్రి ఇంటి నుండి వెళ్ళిపోయాడు. భర్త ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల వెతుకుతుండగా, గ్రామ శివారున గల పోలవరం కాలువలో శవమై కనిపించాడు. దాంతో బాజీ మరణంపై పోలీసులకు భార్య షేక్ కరీమున్నీస ఫిర్యాదు చేయగా అనుమానాస్పద మతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కూతురు షేక్ నస్రీన్, కుమారుడు షేక్ మీరాసా ఉన్నారని ఎస్సై సురేష్ చావ తెలిపారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి చల్లపల్లి : స్థానిక తహసిల్దార్ కార్యాలయ పరిధిలోని ఆదివారం రాత్రి నిమ్మగడ్డ నదీ తీరంలో యధావిధిగా జరుగుతున్న ఇసుక తవ్వకాలు అక్రమ రవాణా వంటివి జరుగుతుండటంతో ప్రశ్నించిన పోలీస్ శాఖ సిబ్బంది పైనే ఇసుకాసురులు దాడికి పాల్పడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దాడి సంఘటనను ప్రతిష్ఠా త్మకంగా తీసుకున్న పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిమ్మగడ్డ కు చెందిన మేడేపల్లి శ్రీనివాసరావు, పల్లెకొండ శ్రీనివాస రావు, కొరపాటి కష్ణను అదుపులోకి తీసుకొని, ఒక జేసిబి తో పాటు టిప్పర్ ను కూడా పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివి సుబ్రహ్మణ్యం తెలిపారు.

29న కష్ణాజిల్లా రచయితల 16వ మహాసభ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణాజిల్లా రచయితల 16వ మహాసభలు ఈనెల 29వ తేదీన అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు జివి పూర్ణచందు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 'ప్రకతి వైపరీత్యాలు పర్యావరణ పరిరక్షణ రచయితల పాత్ర' అనే అంశంపై ఈ మహాసభల్లో రచనలు ఉంటాయని జల విపత్తులతో రాష్ట్రం కకావికలమైన నేపథ్యంలో రచయితల పాత్రపై ఈ మహాసభలు దష్టిపెడతాయన్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న సదస్సులు జలవనరుల నిపుణులు సాహితీవేత్తలైన కి శోభనాద్రి అక్కినేని భవాని ప్రసాద్ అంగత వరప్రసాద్ నరకొండ నరసింహారాజు లతోపాటు అనేకమంది సాహితీవేత్తలు పాల్గొన్నారు. ప్రకతి వైపరీత్యాలకపై 50కి పైగా కవులతో కవి సమ్మేళనం జరుగుతుందని తెలిపారు. 2024 సంవత్సరానికి గాను ఏడుగురు సాహితీ ప్రముఖులకు జిల్లా రచయితల సంఘం పురస్కారాలను అందజేయనున్నట్లు చెప్పారు. హైకోర్టు పూర్వపు న్యాయమూర్తి జస్టిస్ అంబటి శంకర్ నారాయణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు

స్పందన లేక వాయిదా

ప్రజాశక్తి-మోపిదేవి : కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడిచిన సందర్భంగా సాధించిన విజయాలపై 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మోపిదేవి మండలంలో స్పందన లేక వాయిదా వేశారు. గ్రామస్థాయి నుంచి మండలం వరకు స్థానిక సంస్థల్లో టిడిపి, జనసేన అధికారంలో ఉండగా కనీసం నాయకులు, ఉద్యోగ వర్గాల్లో కూడా సమాచారం లేకపొగా స్పందన లేకపోవటంతో ఖాళీ కుర్చీలు దర్శనమివ్వడంతో సాయంత్రం ఐదు గంటలకు అనివార్య కారణాల వలన వాయిదా పడింది.

జనం లేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

రైతు సంక్షేమమే ధ్యేయం : వసంత

ప్రజాశక్తి-మైలవరం: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, అన్నదాతలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు పొలం పిలుస్తోంది పేరుతో కార్యక్రమాలను చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మైలవరంలోని శాసనసభ్యుని కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సోమవారం పొలం పిలుస్తోంది పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ, సెంద్రియ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల కష్టాలు తెలుసుకొని వారికి సేవలందిస్తార న్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో అభివృద్ధి చూపించాం : సౌమ్య

ప్రజాశక్తి- నందిగామ: కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే ఎంతో అభివృద్ధి చేసి చూపించిందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం ఉస్తేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు ఆమె వివరించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, 'వైసిపి పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. రూ.12లక్షల కోట్ల అప్పులే మిగిల్చారన్నారు. ప్రస్తుతం వాటికి ఏటాకు రూ.20వేల కోట్ల వరకూ వడ్డీ చెల్లించాల్సి ఉందన్నారు. ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నమైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే విపత్తులు తోడయ్యాయని, అవాంతరాలను అధిగమిస్తూ.. అభివృద్ధి దిశగా అడుగులేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కొంతమేర ఊరట లభిస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు బిల్లు రూ.1600కోట్లు పెండింగ్ ఉండగా.. ఇటీవల వాటిని విడుదల చేశామన్నారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీలకు రూ.2500 కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు. ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టి.. సాగునీరు అందించామని తెలిపారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి-మైలవరం: వరద బాధితుల సహాయార్థం మైలవరం వివేకానంద పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సేకరించిన విరాళాలు కలిపి రూ 4 లక్షల చెక్కును స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్‌కు సోమవారం ఐతవరంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వరదల వల్ల మైలవరం నియోజకవర్గం లోని పలు ప్రాంతాలు నీట మునిగాయని తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలు స్పందించి వరద బాధితులకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, కరస్పాండెంట్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విఒఎల తొలగింపు దుర్మార్గం

ప్రజాశక్తి-ఎ.కొండూరు: అనేక సంవత్సరాలుగా వెలుగు కార్యాలయంలో విఒఎలుగా పనిచేస్తున్న తమను అధికార పార్టీ నాయకులు తొలగించాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని, ఎనిమిది నెలలుగా జీతాలు రాకపోయినా తాము విధులు నిర్వహిస్తున్నామని విఒఎల సంఘ నాయకులు ఆళ్ల ఉమాదేవి, విజయలక్ష్మి, మాధవి, శాంతి అన్నారు. సోమవారం ఎ.కొండూరులోని వెలుగు కార్యాలయం ఎదుట వివోఎలు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకారణంగా తమను తొలగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని, తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని కోరారు. ధర్నాకు సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, పి.ఆనందరావు మద్దతు ప్రకటించారు.

మురుగునీరు తొలగించండి : చైర్మన్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని తొర్రగొంటపాలెం అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్ దగ్గరా ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన గుంటగా ఉన్న ప్రాంతం మొత్తం మురుగునీరు నిండిపోయి అది ఎటు వెళ్లక రోడ్డు కోతకు గురైంది. విషయం ప్రజల ద్వారా తెలియడంతో ఆ ప్రాంతాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు శ్రీరాం చినబాబు, సీనియర్ నాయకులు మైనేని రాధ, కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, నకిరీకంటి వెంకట్, సంగెపు బుజ్జి, మున్సిపల్ డిఇ శివ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ కమిషనర్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ప్రస్తుతం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.శ్రీనివాసరావు బదిలీపై కొండపల్లి మున్సిపాలిటీకి రానున్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ క్యాడర్ రేషియో లేనందు వల్ల గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రెటరీ గా నియామకం అయ్యి, కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకు సంబంధించిన జీవో ఆదివారం వెలువడింది. త్వరలో క్యాడర్ రాగానే పూర్తిస్థాయిలో కొండపల్లి మున్సిపాలిటీకి బదిలీ అవుతారు. కొండపల్లి మున్సిపాలిటీకి సరైన కమిషనర్ లేక, ఇప్పుడు పూర్తిస్థాయిలో కమిషనర్ వస్తుండటంతో మున్సిపాలిటీ పాలన గాడిలో పడే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

కార్మికుల మృతికి సిఐటియు సంతాపం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మార్బుల్ మేస్త్రి బాలరాజు మృతికి, విటిపిఎస్ క్యాంటిన్ కాంట్రాక్టు క్లీనింగ్ కార్మికురాలు పి.సరస్వతి మృతికి సిఐటియు నాయకులు సంతాపం తెలిపారు. సోమవారం కార్మికుల మృతదేహాలను నాయకులు సందర్శించి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో సిఐటియు గౌరవాధ్యక్షులు యం మహేష్, ఆకుల నాగమల్లేశ్వరరావు, ఆకారపు రమేష్ , బాలబోలు దుర్గారావు, కె వాసు దేవన్ ఉన్నారు.

ఇసుక టిప్పర్లు స్వాధీనం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వేదాద్రి గ్రామంలోని ఇసుక ర్యాంపు నుండి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారంతో చిల్లకల్లు ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మధార్ సాహెబ్ కి చెందిన జేసిబి, షేక్ మాకోజీకి చెందిన లారి దీనిని నడుపుతున్న డ్రైవర్ జి నాగేశ్వరరావు, షేక్ జాన్‌కి చెందిన గల భారీ టిప్పర్లను అదుపులోకి తీసుకున్నారు. వెంటనే వారి పై వాల్టా చట్టం క్రింద కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేటి నుండి పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమ ధ్యేయంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఉద్దేశించిన పొలం పిలుస్తుంది కార్యక్రమం నేటినుండి నిర్వహించడం జరుగుతుందని జగ్గయ్యపేట సహాయ వ్యవసాయ సంచాలకులు సి భవాని తెలిపారు. వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించడానికి మెరుగైన యాజమాన్య పద్ధతులతో పాటు నూతన సాగు విధానాన్ని జత చేయడం చాలా అవసరమని దీనికోసం వ్యవసాయాన్ని నిపుణులు మరియు సాగుదారులు కలిసికట్టుగా పనిచేస్తారు అన్నారు. ప్రతి సీజన్లో వారానికి రెండు రోజులు పాటు రోజుకి రెండు గ్రామాల చొప్పున ప్రతి మంగళ, బుధవారాల్లో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పరిశోధన కేంద్రం మరియు కేవికే శాస్త్రవేత్తలు పాల్గొని వ్యవసాయ క్షేత్రాలు పర్యటించి పంటలు స్థితిగతులు తెలుసుకొని రైతులకు తగు సూచనలు అందిస్తారని తెలిపారు.

ఉచితంగా ఇసుక ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పేద ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సిపిఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ మాట్లాడుతూ ట్రాక్టర్ ద్వారా తరలించడానికి సుమారు రూ.3500 నుండి 4 వేల వరకు ప్రజలు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. వరదల కారణంగా ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు అనుమంచిపల్లి ప్రభుత్వ ఇసుక స్టాక్ పాయింట్ నుండి ఇసుకను ఉచితంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు మెటికల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు గ్రామానికి చెందిన సోమమ్మపై అత్యాచారం చేసి హత్య చేసిన వ్యక్తికి మచిలీపట్నం అదనపు జిల్లా జడ్జి ఎస్.సుజాత జీవిత ఖైదు విధించినట్లు ఈర్లపాడు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. మృతురాలు అక్క పద్మ ఫిర్యాదు మేరకు ఎస్సై సోమేశ్వరరావు కేసు నమోదు చేసి అప్పటి నందిగామ రూరల్ సీఐ నాగేంద్రకుమార్ , ఏసిపి నాగేశ్వర్ రెడ్డి విచారించి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నేరం రుజువు కావడంతో నిందితునికి జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం నందిగామ కాకానీ నగర్ కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పెద్దాపురం వీరులపాడు మండలంకు చెందిన రంగిశెట్టి నీలిమకు రూ.5 లక్షలు, నందిగామ పట్టణానికి కాకానీ నగర్‌కు చెందిన లేళ్ల సావిత్రి రూ. 92,902 విలువైన చెక్కులను అందజేశారు.

క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రతి వ్యక్తి విద్యార్థులకు ఎంతో కొంత సహాయపడాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ అన్నారు. వత్సవాయి మండలం జడ్పీఎస్ హైస్కూల్లో సోమవారం మండల స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆరుద్ర యూత్ ఆధ్వర్యంలో టీ షర్టు పంపిణీ కార్యక్రమం జరిగినది సుమారు పదివేల రూపాయలు ఖర్చుతో కొంతమంది పిల్లలకు టీ షర్టు పంపిణీ చేయడం జరిగినది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వరద సమయంలో కూడా ఆయనకు తోచిన సహాయం చేసిన వ్యక్తి ఆరుద్ర నాగేశ్వరావు అని అన్నారు. చేశారు వత్సవాయి మండలంలో ఒక ఇల్లు షాక్ సర్క్యూట్ పెద్ద మొత్తం ఆస్తి నష్టపోగా వారు వారికి తన వంతు సహాయకంగా రూ.5 వేలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పులి భవనేష్, కాకాని వెంకట శ్రీనివాసరావు, బిఎస్ఎన్ రెడ్డి, అద్దంకి సుధాకర్ జ్యోతి, శాంతి జ్యోతి, పద్మావతి, గురు లక్ష్మి, పి ఈ టి బాబురావు, మురళీధర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇ ప్రొఫెసర్‌కు అరుదైన గుర్తింపు

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ వి ధనరాజు ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికాలోనే స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీ ఇటీవల జరిపిన శాస్త్రవేత్తల డేటా విశ్లేషణ ప్రక్రియ ద్వారా రెండు శాతం ఉత్తమ శాస్త్రవేత్తల ర్యాంకులను ప్రకటించిందని అందులో తమ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న ధనరాజు టాప్ 2 ర్యాంకింగ్ జాబితాలో స్థానాన్ని పొందారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఒక లక్ష మంది ప్రొఫెసర్ల ప్రస్తారణాలను పరిశీలించిన తరువాత ఈ ర్యాంకులను స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీ ప్రకటించగా అందులో 2024 సంవత్సరానికి లక్కిరెడ్డి బాల్ రెడ్డి కళాశాల ప్రొఫెసర్ ఉండటం గమనార్హం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 20 కేటగిరీలో పబ్లికేషన్స్ డేటాను విశ్లేషించిన స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీ అంతర్జాతీయంగా ఉన్న ప్రొఫెసర్ల రీసెర్చ్ వర్క్, పబ్లికేషన్స్, సైటేషన్ వంటి కీలక అంశాలను పరిగణలోకి తీసుకొని ర్యాంకులను కేటాయించింది అన్నారు. ఎనర్జీ, బయో ఫ్యూయల్, పొల్యూషన్ కంట్రోల్ విభాగాల్లో ధనరాజు అత్యుత్తమ పనితీరును కనపరిచారని అన్నారు. ధనరాజును కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మెకానికల్ విభాగాధిపతి శ్రీకర్ రెడ్డి, అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

'మీకోసం'లో 160 అర్జీలు స్వీకరణ

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందే అర్జీలను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి జి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ యం. వాణిలతో కలిసి మీకోసం- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 160 అర్జీలు అందినట్లు కలక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రతిరోజు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీకోసం అర్జీల జాబితా వస్తోందని వాటిని సకాలంలో సరైన విధానంలో పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3,578 అర్జీలు అందాయని వాటిలో 502 అర్జీలు ఇంకా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గడువు దాటిన అర్జీలు రెవెన్యూ శాఖలో 7, పోలీస్ శాఖలో 6 పెండింగ్ ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ గణేషు, డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, సర్వే భూ రికార్డుల ఏడి మనీషా త్రిపాఠి, ఐసిడిఎస్ పిడి సువర్ణ పాల్గొన్నారు.

ఎస్పి కార్యాలయంలో...

కృష్ణాజిల్లా పోలీస్ శాఖ బాధితులకు ఎల్ల వేళలా అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ. ఆర్ గంగాధర్ రావు అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం(మీ కోసం) నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.మొత్తం 53 మంది ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన ట్లు ఎస్పీ కార్యాలయం తెలిపింది.

హుండీలను లెక్కిస్తున్న దృశ్యం

కొండాలమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూ. 26.92 లక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీలను సోమవారం లెక్కించారు. తనిఖీ అధికారి, మచిలీపట్నం, కగ్గా శ్రీనివాసరావు, శ్రీ అమ్మ వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు గుడ్లవల్లేరు పోలీసు సిబ్బంది సమక్షంలో తెరిచి లెక్కించగా మొత్తం 65 రోజులకు గాను నోట్లు ద్వారా రూ.2,56,8696, చిల్లర ద్వారా రూ.1,23,951 వెరసి మొత్తము రూ.26,92,647లు వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమములో ఇండియన్ బ్యాంకు సిబ్బంది , సేవా సమితి వారు, దేవస్థాన సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

రూ.10వేలు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : ది కృష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ గడ్డం రాజా కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈనెల 21న గడ్డం రాజా మరణించడంతో ఆయన కుటుంబానికి సోమవారం సానుభూతిని తెలియజేశారు. అంతిమ యాత్రలో యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ అమీద్ అలియాస్ అమీర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, సిఐటియు పట్టణ కార్యదర్శి టి. లక్ష్మణరావు, నాయకులు బొబ్బరిపల్లి ఆంజనేయులు, రాజు, బోయిన వీర్రాజు, రెడ్డి నాగరాజు, కల్వకుంట నాగరాజు, ఎండి రషీద్ బేగ్, ఎస్ ఎం మొహిద్దిన్ భాష, భాష, ఎస్కే బాబావలి, అన్నమనేడు వెంకటరమణ, ఎస్కేశన్న తదితరులు పాల్గొన్నారు.

27న జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన విజయవాడలోని ప్రభుత్వ ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృష్ణాజిల్లా జూనియర్ బాల బాలికల జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, విజయ్ కుమార్ సోమవారం తెలిపారు. 27వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకల్లా ఎస్ ఆర్ ఆర్ కళాశాలలోని వాలీబాల్ క్రీడా మైదానంలో రిపోర్ట్ చేయాలన్నారు. జిల్లాలో ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని అన్నారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థులు కర్నూలు జిల్లాలో అక్టోబర్ 6, 7 తేదీలలో జరగబోయే ఏడవ రాష్ట్రస్థాయి షుటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

వైద్యులపై దాడులు అరికట్టాలని నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వైద్యులపై దాడులను అరికట్టి ,దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం ఆధ్వ ర్యంలో సోమవారం మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ కాకినాడ ఫోరెన్సిక్ డాక్టర్ ఉమా మహేశ్వరరావుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలకత్తాలో ఒక మహిళా డాక్టర్ దారుణమైన రేప్, మర్డర్ జరిగి నెల కావస్తున్నా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ సంఘటనలు పునరావతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మచిలీపట్నంలో ప్రభుత్వ వైద్యులు రాత్రిళ్ళు నైట్ డ్యూటీ చేసే సమయంలో చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, క్యాజువాలిటీ డాక్టర్లు ప్రతిరోజు పేషెంట్లు వారి తాలూకు మనుషులతో ఎన్నో చివాట్లు తింటూ ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యుల సంఘం అధికారి డాక్టర్ భానుమూర్తి, మచిలీపట్నం యూనిట్ కార్యదర్శి డాక్టర్ భరత్ సింగ్ నాయక్ , డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ , మహిళా వైద్యులు వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈవిఎం గోడౌన్ తనిఖీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ను కట్టుదిట్టంగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సోమవారం నగరంలోని కలెక్టరేట్లో గల జిల్లా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదాములో ఈవీఎంలను చాలా జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. నిరంతరం గట్టి పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మార్కెటింగ్ ఏడి నిత్యానందం, తెలుగుదేశం, సిపిఎం, బిజెపి, బి ఎస్ పి పార్టీల ప్రతినిధులు బత్తిన దాసు, కొడాలి శర్మ,పంతం గజేంద్ర రావు, సౌదాడ బాలాజీ పాల్గొన్నారు.

గోడౌన్ పరిశీలిస్తున్న కలెక్టర్, రాజకీయ పార్టీల నాయకులు

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు యువ నాయకులు సింహాద్రి వికాస్ పుట్టినరోజు వేడుకలు అవనిగడ్డ వైసిపి పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. రమేష్ బాబు వైసీపీ నాయకులు కడవకొల్లు నరసింహారావు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో భారీ కేకు కట్ చేసి సింహాద్రి వికాస్ కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, పార్టీ నియోజకవర్గ అధికారులు సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

ఎంఎల్ఎకు చెక్కు అందిస్తున్న మహిళలు

సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.2.50 లక్షలు అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు మహిళా సంఘాల నేతలు స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహంలో అయనకు చెక్కులను అందజేశారు. వరద బాధితుల సహాయార్థం మాంటిస్సోరి మహిళా సంఘం లక్ష రూపాయలు, అన్నె నరసింహారావ, పుష్పలీలావతి దంపతులు లక్ష రూపాయలు, యలమంచిలి నాగేశ్వరరావు దంపతులు 50 వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి మహిళా సంఘం అధ్యక్షురాలు వల్లూరుపల్లి లక్ష్మి, ఉపాధ్యక్షురాలు జాస్తి రాజ్యలక్ష్మి, కార్యదర్శి వల్లూరుపల్లి శారద, కోశాధికారి ఝాన్సీలక్ష్మి, సంయుక్త కార్యదర్శి దండముడి జయలక్ష్మి, కాజ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

చెస్‌లో బంగారు పతకాలు రావడంపై హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత్ క్రీడాకారులు చెస్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దివి చెస్ వారి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. హంగేరీ దేశంలో జరిగిన 45వ చెస్ ఒలంపియాడ్ లో భారత్ తన సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించినట్లు దివి చెస్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు జల్లూరు వెంకట్ భరత్ కుమార్ తెలిపారు. ఈ చెస్ ఒలంపియాడ్ పోటీలు 100 సంవత్సరాల తర్వాత భారత్కు స్వర్ణ పథకం రావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఓపెన్ క్యాటగిరి ఉమెన్ క్యాటగిరి సింగిల్స్‌లో ఆరు గోల్డ్ మెడల్స్ సాధించడం విశేషం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలసి విజయోత్సవం జరుపుకొని కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కే బాల కోటేశ్వరి పీడీలు ఎం ఉదయ్ కుమార్ ఎస్ శ్రీకాంత్ ఏ భాను ప్రకాష్ పిఈటి వీరకుమార్ వివిధ ప్రవేట్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ

నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణా నది వరదల వల్ల సర్వం కోల్పో యిన మండల పరిధిలోని పాతఎడ్ల లంకలో గల వితంతువు లకు యుటిఎఫ్ కష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి కనకారావు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన సంఘంగా యుటిఎఫ్ కరోనా టైంలో ఐసోలేషన్ కేంద్రాల ఏర్పాటు, కరోనా బాధితులకు మూడు కోట్ల రూపాయల వరకు రాష్ట్రవ్యాప్తంగా ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నీలం ప్రభాకర్ రావు, జిల్లా కార్యదర్శులు బీజీ గోపాలకష్ణ, ఎన్ వెంకటేశ్వరరావు, లంక నరేంద్ర, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ టి శివ కోటేశ్వరరావు, జిల్లా అడక్ కమిటీ సభ్యులు వి రాజారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నున్న ఆంజనేయులు, మండల శాఖ బాధ్యులు కే జీవేంద్రరావు బి. శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్ 23 బ్లాక్ డే సందర్భంగా కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం పిలుపులో భాగంగా కొండపల్లి పారిశ్రామికవాడలో హెచ్ పి గ్యాస్ ప్లాంట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులు కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల తమ హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ డిమాండ్ చేశారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-కంచికచర్ల: పరిటాల పరిధిలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్‌సి విభాగం ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు జరిగే ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను సోమవారం కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామ్మోహనరావు ప్రారంభించారు. రామమోహన్‌రావు మాట్లాడుతూ ఈ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో పలు ఇంజనీరింగ్ కళాశాలల నుండి అధ్యాపకులు పాల్గొంటున్నారని, ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవచ్చున్నారు. విద్యార్థులు, వత్తి నైపుణ్యాలను, నాయకత్వ లక్షణాలను మెరుగుపరచుకోవచ్చుని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శశిధర్ మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతరం మారుతున్న టెక్నాలజీ ని తెలుసుకొని విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు.. ఇటువంటి ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ అధ్యాపకులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మొదటి రోజు కార్యక్రమం లో భాగంగా కె.యల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.సునీత క్లౌడ్‌ని ఉపయోగించి డేటా అనలిటిక్స్ అప్లికేషన్‌లను రూపొందించడం అనే అంశం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కోర్డినేటర్ జి విజయ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ పి.చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ యం. శ్రీదేవి పాల్గొన్నారు.

దుర్గమ్మకు బంగారు హారం బహూకరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మకు అలంకరణ నిమిత్తం బంగారు హారంను గుంటూరు శ్రీ నగర్ కాలనీకి చెందిన కె.కిరణ్‌బాబు, కుటుంబసభ్యులు సోమవారం బహూకరణ చేశారు. ఆలయ అధికారులను కలిసి 53 గ్రాముల బరువు కలిగిన బంగారు లక్ష్మీ కాసుల పేరును కానుకగా అందజేశారు. అనంతరం వీరికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించగా ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

కార్మికుల వేతనాలు చెల్లించండి

ప్రజాశక్తి-గంపలగూడెం: ఊటుకూరు గ్రామపంచాయతీ పరిధిలో గత కొన్నేళ్లుగా పారిశుధ్య విధుల్లో కొనసాగిన కార్మికులకు జీతాలు చెల్లించాలని, స్థానిక ఎంపీడీవో ఎం చెన్నయ్యకు కార్మికులు వినతిపత్రం సమర్పించారు. వివిధ పనుల్లో దీర్ఘకాలం పనిచేసిన కార్మికులను అర్ధాంతరంగా తొలగించినప్పటికీ జీతాలు రాలేదని ఆ వినతిలో కార్మికులు పేర్కొన్నారు. మొత్తం ఆరు మంది కార్మికులకు 5.15 లక్షల రూపాయలు రావాల్సి ఉందని వివరించారు. వెంటనే స్పందించి, కూలి, నాలి చేసుకొని జీవించే మా కుటుంబాలను ఆదుకోవాలని కార్మికులు కోరారు. వై వెంకటేశ్వరరావు, కే రాజేంద్రప్రసాద్, గద్దల ప్రసాద్ తదితరులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

ప్రణాళికతో ముందుకు సాగితే అద్భుత విజయాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: వ్యాపార, వాణిజ్య రంగాల్లో నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగితే అద్భుతమైన విజయాలను సొంతం చేసుకోవచ్చని ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చిన్న, మధ్య తరహా పరిశ్రమల అసోసియేషన్ అధ్యక్షులు వాసిరెడ్డి మురళీకష్ణ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల మేనేజమెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం మీట్ ది సీఈవో కార్యక్రమంలో భాగంగా వ్యాపార, వాణిజ్య రంగాల్లో స్థాపన, రాణింపు అంశాలపై ప్రసంగాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా హజరైన వాసిరెడ్డి మురళీకష్ణ మాట్లాడుతూ ఉద్యోగం చేయటం అనే ఆలోచన నుంచి సొంతంగా వ్యాపారం చేయాలనే తలంపును విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు. వ్యాపారాన్ని ప్రారంభించేందుకు కొంత అనుభవం, మరికొన్ని నైపుణ్యాలు అవసరమన్నారు. మొదటి విద్యార్థులు ఎంచుకున్న వ్యాపార రంగానికి సంబంధించి కొంత అనుభవాన్ని సంపాదించాలన్నారు. వ్యాపారానికి మూలధనంతో పాటుగా కొంత నష్టభయాన్ని ఎదుర్కొనే తత్వాన్ని సైతం పెంపొందించుకోవాలన్నారు. వ్యాపారంలో నష్టం రావటం సహజమన్నారు. అయితే నిర్ధిష్టమైన ప్రణాళికతో అడుగులు వేస్తే చక్కని లాభాలతో పాటుగా అపూర్వమైన అభ్యున్నతిని జీవితంలో సాధించేందుకు అనేక అవకాశాలు ఎదురు చూస్తున్నాయని వివరించారు. ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కష్ణవేణి, పీజీ డైరెక్టర్ ఎస్ వెంకటేష్, ఎంబీఏ విభాగాధిపతి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కోతులు, కుక్కల బెడదపై వినతి

ప్రజాశక్తి-తిరువూరు: నిత్యం పిల్లలను సైతం గాయాలపాలుచేస్తూ భయ బ్రాంతులకు గురిచేస్తున్న కోతులు, కుక్కలను నివారించాలని పౌర సమాజం ఆధ్వర్యంలో తిరువూరు పట్టణ ప్రజలు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి నగర పంచాయతీ కమిషనర్ లోవరాజుకు వినతిపత్రం అందజేశారు. బైపాస్ రోడ్డు వినాయక దేవాలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా మహిళలు సైతం ర్యాలీ పాల్గొని కోతులు, కుక్కల వల్ల మానవళికి జరుగుతున్న నష్టంపై నినాదాలు చేస్తూ నగర పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజలపై దాడి చేస్తూ, ఇంట్లోని వస్తువులు, ఆహార పదార్థాలను ఎత్తుకెళుతున్న కోతులు, కుక్కలను అరికట్టలన్నానారు. ఇంటి పరిసరా ల్లోని పెరటి తోటలో పండిన పండ్లు కూరగాయలను కోతులు నాశనం చేస్తున్నాయని, రైతులు సాగుచేసిన పంటలను సైతం కోతులు నష్టపరుస్తున్నాయని, కోతు లకు భయపడి పిల్లలు మహిళలు తలుపు గడులు పెట్టుకుని జైలు జీవితం గడుపుతున్నారని, చిన్నపిల్లలు మహిళల చేతుల్లో ఉన్న ఆహార పదార్థాలు విలువైన వస్తువులను సైతం కోతులు దాడి చేసి ఎత్తుకుపోతు న్నాయని అవేదన వ్యక్తం చేశారు. కోతుల, కుక్కల నివా రణకు వెంటనే చర్యలు తీసుకొని కోతులు కుక్కల దాడుల నుంచి ప్రజలను కాపాడాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, వివిధ ప్రజాసంఘాల నాయకులు మేకల నాగేంద్ర ప్రసాద్, జి.కృష్ణమోహన్, మోరంపూడి రాంబాబు, కొమ్మినేని రాజేష్ ఖన్నా, నంద్యాల ఆంజనేయులు, గుళ్లపల్లి వెంకటరత్నం, ఎస్.నాగేశ్వరరెడ్డి, సాంబారు వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, పి.తులసిరాణి, సిపిఐ నాయకులు మాలపాటి ఉదయ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వసుమర్తి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు పట్టణ శివారు పిటి కొత్తూరులో స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలని కోరుతూ తిరు వూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ గుమ్మా వెంకటేశ్వరి ఆర్డీవో కొత్తా మాధవికి సోమవారం వినతి పత్రం సమర్పించారు. నగర పంచాయతీలో భాగమైన పిటి కొత్తూరులో ఎవరైనా చనిపోతే అంతిమ సంస్కారాలు నిర్వహించుకోవడానికి స్మశాన వాటిక లేక ప్రజలు దశా బ్దాల తరబడి నానా అవస్థలు పడుతున్నారని ఆమె ఆర్డీఓ దష్టి తీసుకెళ్ళారు. పీటీ కొత్తూరులో సుమారు 1200 మంది పైగా కుటుంబాలు నివాసముంటున్నా రని, ఎవరు మరణించినా, తిరువూరు - మధిర రోడ్డు పక్కనే అంతిమ సంస్కారాలు నిర్వహించుకోవలసి వస్తుందని ఆమె ఆర్డీవో కు వివరించారు. ఎన్నిసార్లు అధికారులకు సమస్యను వివరించినా ఫలితం కనిపిం చలేదని వెంకటేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు ఆమె విజ్ఞప్తి చేశారు.

పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని రావిరాల రెండో అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషణ మహా ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఐసిడిఎస్ సిడిపిఓ జె లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తిన్నాలని, పౌష్టికాహార లోపాలను ప్రతిఒక్కరు అధికమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ కె నాగమణి, సూపర్ వైజర్ కె సువర్ణ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్యశిబిరం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో సోమ వారం పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేశా రు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, నగర పంచా యతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి శిబిరాన్ని ప్రారం భించారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలను నగర పంచాయతీ అధికారులు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కమిషనర్ లోవ రాజు, వైద్య అధికారి గార్గేయి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: విద్యార్థులు విద్యుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని మండల టిడిపి అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరెడ్డి అన్నారు. మండల స్థాయి ఆటల పోటీలను స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం ప్రారంభించారు. మండలంలో ఉన్న అన్ని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు మరియు కస్తూరిబాయ్ గాంధీ బాలికల పాఠశాల , గురుకుల పాఠశాల మరియు అన్ని ప్రైవేటు పాఠశాలల బాలికలకు ఈపోటీ నిర్వహిస్తున్నట్లు ఈ పోటీలలో కోకో, కబాడీ, వాలీబాల్ షటిల్ బ్యాడ్మింటన్, ఆటలలో పోటీలు నిర్వహించి నియోజకవర్గస్థాయికి ఎన్నుకోవడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి పి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధర్మశీల, మాజీ సర్పంచ్ జానలపాటి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. **విస్సన్నపేట:** విసన్నపేట మండలం నరసాపురం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎంపీడీవో యస్.వెంకట రమణ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ నక్క రామకృష్ణ, సర్పంచ్ నాగమణి, శోభలత, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల:** క్రీడలు శారీరక దఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు అన్నారు. కంచికచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు పిల్లల శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ నెల 25 నుండి నియోజకవర్గ స్థాయిలో జరిగే ఆటల పోటీలలో కంచికచర్ల మండలం పేరు నిలబెట్టాలని క్రీడాకారులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బి బాలాజీ నాయక్, స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల ఇన్చార్జి గండ్రాల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. **వత్సవాయి:** క్రీడలు శారీకక దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని జడ్పిటిసి ఏసుపోగు దేవమని అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో జిల్లా పరిషత్తు హైస్కూల్లో ఆటల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌కుమార్, విద్యా కమిటీ చైర్మన్ కోలుసు సామ్రాజ్యం, జగ్గయ్యపేట నియోజకవర్గ స్కూల్ గేమ్స్ ఇన్చార్జి గంట వెంకటేశ్వర్లు, చావుడా నాయక్, పీడీలు ఎల్ సరోజ, ఎం నాగేశ్వరావు, శారద కుమారి, వై లక్ష్మీ కుమారి, ఆర్ ప్రభాకర్‌రావు పాల్గొన్నారు. **గంపలగూడెం:** ఒక విద్యార్థి ఒక ఆటను మాత్రమే ఎంపిక చేసుకుంటే రాణించవచ్చని తిరువూరు ఎమ్మెల్యే కే శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక జడ్పీహెచ్‌ఎస్ నందు ఎస్‌జిఎఫ్ఐ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పలు రకాల ఆటలను ఎంపిక చేసుకొని నష్టపోవడం కన్న ఒకే దానిలో కొనసాగితే విజయం సాధ్యమన్నారు. ఈ సందర్భంగా పరిరకాల క్రీడాకోట్లను ఆవిష్కరించారు. సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంఈఓ పివిడిఎల్ నరసింహారావు, హెచ్‌ఎం బి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

కంచికచర్లలో...

విస్సన్నపేటలో...

అంబేద్కర్‌ను అవమానించిన

రఘురామ కృష్ణంరాజును బర్తరఫ్ చేయాలి

మచిలీపట్నంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

గుడివాడలో వినతిపత్రాన్ని అందజేస్తున్న బిఎస్‌పి నాయకులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానించిన ఉండి ఎంఎల్ఏ రఘురామ కృష్ణంరాజును పదవి నుండి బర్తరఫ్ చేయాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసి చట్టంపై సుమోటోగా కేసు పెట్టాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత జేఏసి అధ్యక్ష ,కార్యదర్శులు జక్కుల ఆనందబాబు బేతపూడి రవి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద కట్టిన బ్యానర్ అడ్డులేకపోయినప్పటికీ రఘురామ కష్ణంరాజు కావాలని అంబేద్కర్ బ్యానర్ చించి వేశాడని కావాలని దళితులను అవమారనించపై మండిపడ్డారు. బ్యానర్ చించడం వంటే రాజ్యాంగాన్ని అవమించడమేనని కాబట్టి రఘు రాం కష్ణంరాజు ను పదవి నుండి బర్తరఫ్ చేసి,సుమోటోగా ఎస్సీ ఎస్టీ అట్రాసి చట్టం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ డికె బాలాజీ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జె ఏ సి,నాయకులుకొడమంచిలి చంద్రశేఖర్ ,ఉచ్చుల గణేష్, వై చైతన్య,గంట వెంకటేశ్వర రావు , మందా బాబురావు గడిదేసి దేవిడి రాజు ,వంపుగడవల చౌదరి జనసేనా జిల్లా వైస్ ప్రెసిడెంట్‌బాలాజీ బిఎస్పి ప్రెసిడెంట్ విజయ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రాఘురామకృష్ణరాజును సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బెగ్గం ప్రసాదరావు మాట్లాడారు. అనంతరం ఆర్‌డిఓ కార్యాలయ డిటి బాలాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు హరిబాబు, పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు దాసరి భానుకుమార్, నాయకులు దోమతోటి రాజు, బొడ్డు జయరాజు, మాతంగి రవి, మణెమ్మ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

కార్మిక సంఘాల నిరసన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఈనెల 23 ఆల్ ఇండియా బ్లాక్ డే ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మండలంలోని అంగలూరు గ్రామంలో పంచాయితీ ఆఫీసు వద్ద అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్, స్కూల్ స్వీపర్స్ తదితర సంఘాలు ప్లకార్డ్స్ ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి.వి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలన్నారు. స్వీపర్స్ 6 నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సిఐటియు నాయకులు బ్రమావతి శివనాగలక్ష్మి,గిరికుమారి, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు చిలుముల కష్ణ,కౌలు రైతు సంఘం నాయకులు గంటసాల వెంకటేశ్వరరావు, స్వీపర్స్ షైక్ మస్తానబీ, డి.రమాదేవిమిడ్ డే మీల్స్ కొడాలి రాహేలు మనం శివ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** కేంద్రకార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక ఏలూరురోడ్డు లోని సెంటర్‌లో ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఏఐటి యుసి జిల్లా కన్వీనర్ టి.తాతయ్య, ఏఐటియుసి గౌరవాధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు జి.శేషు, సిహెచ్ సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం : మంత్రి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : మహిళలు చిన్నారులను వేధిస్తున్న రక్తహీనత సమస్యను పారద్రోలడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నడుచుకుంటూందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక శారదానగర్ లో సోమవారం నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో పాల్గొన్న మంత్రి చిన్నారులకు అన్నప్రాసన చేసి పోషకాహారాన్ని అందించారు. పలువురు గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన బండి రామకష్ణ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి.బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల : సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి సంతాప సభ సోమవారం ఘంటసాల సిపిఎం నాయకులు బలే రమేష్ అధ్యక్షతన ఘంటసాలలో జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ సెక్రటేరియట్ సభ్యులు మాదల వెంకటేశ్వం రావు మాట్లాడుతూ ఏచూరి ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమం నుండి పార్టీ జాతీయ నాయకుడిగా ఎదిగారన్నారు. యునైటెడ్ ఫ్రంట్ నుండి ఇటీవల ఇండియా వేదిక సమన్వయం చేయటంలో ఏచూరి పాత్ర దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. అటువంటి మహానాయకుడు మృతిచెందడం తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మేడంకి

వెంకటేశ్వరావు, వెనిగల్ల నాగమణి, జటా వతు శివశంకర్నాయక్, వాకా రామచంద్ర రావు పాల్గొన్నారు.

పలుచోట్ల 'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : ఇది ప్రజలు కోరుకున్న మంచి ప్రభుత్వమని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి వారి సంక్షేమాభివద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం మధ్యాహ్నం మంత్రి మచిలీపట్నం మండలంలోని పొలాటితిప్ప, పల్లెతుమ్మల పాలెం, కోన గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ అభివద్ధి పథకాలు ప్రజలకు మంత్రి వివరించి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు,లంకే నారాయణ ప్రసాద్, కూటమి నాయకులు బండి రామకష్ణ, మచిలీపట్నం తహసిల్దార్ మధుసూదనరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొని మాట్లాడారు. తొలుత పంచాయతీ ఆవరణలో ఎమ్మెల్యే రాము మొక్కలు నాటారు. ఎంపీడీవో డి కష్ణవేణి, రీఛార్జి తాసిల్దార్ కనకదుర్గ, ఈవోపీఆర్టి దిలీప్ కుమార్, ఎంఈఓ 1,2 జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ముత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-గన్నవరం : నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో మండలంలోని సూరంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్‌బాబు మాట్లాడుతూ మత్తు వదిలితేనే భవిష్యత్తు.అని, మత్తు పదార్థాల జోలికి వెళ్ళద్దు అని అన్నారు. మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ జాకబ్ రాజు మాట్లాడుతూ మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. కార్యక్రమములో ఉపాధ్యాయులు జి గోవిందా రాజు, అనిల్ కుమార్, రవికుమార్, ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కృష్ణ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌తో సామూహిక రాయబారం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ సమరం, ప్రేమ్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరిట విద్యావ్యవస్థను ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందని అందులో భాగంగానే డిగ్రీ విద్యావ్యవస్థలో అనేకమైనటువంటి మార్పులు చేసిందని, ఈ మార్పులు ఏమాత్రం కూడా విద్యావ్యవస్థను మెరుగుపరిచే విధంగా లేవన్నారు. అలాగే డిగ్రీ విధానంలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన విద్యా దీవెన వసతి దీవెన బకాయిలు 3480 కోట్లు తక్షణమే విద్యార్థులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో నిత్యవసర సరుకులు ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు రూ 3 వేల వరకు పెంచాలని, పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలను తక్షణమే హాస్టల్స్ కు విడుదల చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయడం ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నేడు ఆటల పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి ఉయ్యూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉయ్యూరు మండలస్థాయి అండర్-14, అండర్ -17 బాల బాలికల ఆటల పోటీలు, ఎంపికలు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాల ఆవరణలో మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తున్నట్లు మండల స్పోర్ట్స్ ఇన్చార్జ్ జీవీ రమణ తెలిపారు. మంగళవారం అండర్-14, అండర్ -17 బాలుర ఎంపిక, బుధవారం బాలికల ఎంపికలు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, యోగాసనాలు, అథ్లెటిక్స్‌లో జరుగుతాయని వివరించారు. ఆటలపోటీల ఎంపికలు ఎంఈఓలు పద్మా రాణి, సుధారాణి, హెచ్ఎం జ్యోత్స్నదేవి పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు.

ఎండియు వ్యవస్థను రద్దు చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఎండియు వ్యవస్థను రద్దు చేయాలని రేషన్ డీలర్స్ సంక్షేమ సమాఖ్య జిల్లా అధ్యక్షులు దివి లీలామధవరావు, డిమాండ్ చేశారు. సోమవారం గన్నవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల రేషన్ డీలర్లకు తీరని అన్యాయం జరిగిందన్నారు. వాహనాలు పెట్టడం వల్ల డీలర్లకు ప్రాధాన్యత లేకుండా పోయిందని చెప్పారు. అసలు డీలర్ వ్యవస్థ లేకుండా చేయాలని చూస్తే గట్టిగా ఒత్తిడి చేసినట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమిషన్ తో పాటు గౌరవ వేతనం చెల్లించాలన్నారు. రేషన్ షాపుల బైఫర్ కేషన్ లో రేషన్ కార్డుల సంఖ్యను తగ్గించాలన్నారు. ఈ సమస్యలపై చర్చించడానికి ఈనెల 25వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో రాష్ట్ర స్థాయిలో సమావేశం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రేషన్ డీలర్లు పాల్గొనాలన్నారు.

బాధ్యతల స్వీకారం

కొండాలమ్మ దేవస్థానం ఈవో ఆంజనేయస్వామి

సుబ్రహ్మణ్యే శ్వర స్వామి నూతన డిప్యూటీ కమిషనర్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కొండాలమ్మ అమ్మవారి దేవస్థాన నూతన కార్య నిర్వహణాధికారిగా మద్ది ఆంజనేయ స్వామి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ కార్యనిర్వహణాధికారి పనిచేసిన కానూరి సురేష్ బాబుని యన్‌టిఆర్ జిల్లా , వేదాద్రి , శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి బదిలీ అయినట్లు తెలిపారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యే శ్వర స్వామి వారి దేవస్థానంనకు నూతన డిప్యూటీ కమిషనర్‌గా దాసరి శ్రీరామ వరప్రసాదరావు సోమవారం భాధ్య తలు స్వీకరించారు. ఇప్పటి వరకు గుంటూరు జిల్లా, పెదకాకాని, శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తూ దాసరి శ్రీరామ వరప్రసాదరావు మోపిదేవి దేవస్థానానికి బదిలీపై వచ్చారు. ఇప్పుడు వరకు మోపిదేవి దేవస్థానంలో సహాయ కమిషనర్‌గా పనిచేస్తున్న నల్లం సూర్యచక్రధర్ రావు తూర్పుగోదావరి జిల్లా వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి బదిలీపై వెళ్లారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించే ముందు ప్రసాద్‌రావు నాగపుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

బస్సులు లేక ప్రయాణీకులు ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు నుండి అడ్డాడి మార్గంలో విజయవాడ వెళ్లే ఆర్టీసీ బస్సులు కొంతకాలంగా నిలుపుదల చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రయాణికులు తెలుపుతున్నారు. గుడ్లవల్లేరు నుండి అడ్డాడ , పామర్రు మీదగా విజయవాడ వెళ్లే ఆర్టీసీ సర్వీస్ బస్సులు ఉదయం 3 గంటలకు, 4 గంటలకు 8:50 కి, 10 గంటలకు వెళుతున్నాయి. అయితే విజయవాడ నుండి సాయంత్రం 5 30 నిమిషాలకు గుడ్లవల్లేరు రావలసిన బస్సు కొద్దిరోజులుగా నిలుపుదల చేయడంతో నిత్యం ఉద్యోగులు, వ్యాపారాల నిమిత్తం, విజయవాడకు వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లే రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కావున గవర్నర్ పేట డిపోకు చెందిన ఈ సర్వీస్ బస్సులను గతంలో లాగా సమయానికి నడిపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుచున్నారు.

కార్మిక హక్కులను హరించొద్దు

- లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి
- ధర్నాలో రైతు, కార్మిక సంఘాల నాయకులు

లెనిన్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ: కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బ్లాక్ డే నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం విజయవాడ లెనిన్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు , సమ్మె చేసే హక్కు లాంటి కార్మిక చట్టాలు వంద సంవత్సరాల క్రితమే పోరాడి సాధించుకున్నామని, కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికులకు సంఘాలు పెట్టుకునే హక్కు, కనీస వేతనాలు, సమస్యల పరిష్కారం కోసం బేరసారాలు ఆడే హక్కు లేకుండా చేసేందుకు 29 కార్మికచట్టాల్ని నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని అన్నారు. శ్రమ ద్వారానే సమాజం అభివృద్ధి చెందిందని, కానీ కార్పొరేట్లకు ఊడిగం చేసేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మికులకు ఎటువంటి హక్కుల లేకుండా కట్టు బానిసలుగా మార్చే కుట్రకు ప్రభుత్వం పూనుకుందని అన్నారు. లేబర్ కోడ్స్ పరిరక్షణ కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు పేరుతో పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటు పరం చేసేందుకు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. సిఎం చంద్రబాబు ప్రయివేటీకరణ జరగనీయమనిప్రకటన చేస్తూనే...ప్రయివేటు రంగంలో రాని నష్టాలు ప్రభుత్వ రంగంలో ఎందుకు వస్తున్నాయి పరిశీలన చేయాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, ధ్వంద్వ వైఖరితో మాట్లాడటం అంటే రాష్ట్ర ప్రభుత్వం వక్రబుద్ధి ఏంటో ఆర్ధమవుతుందన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంధ్రనాద్ మాట్లాడుతూ... లేబర్‌కోడ్స్ రద్దు కోసం రాబోయే కాలంలో మరిన్ని ఐక్యపోరాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పచ్చి కార్మిక, రైతాంగ , ప్రజావ్యతిరేక ప్రభుత్వంగా మారిందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని ప్రమాదంగా పరిణమించిందని విమర్శించారు. కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకునేందుకు లేబర్ కోడ్స్‌రద్దు కోసం మరిన్ని ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల పోరాటాలకు సంయుక్త కిసాన్ మోర్చా అండగా నిలుస్తుందని అన్నారు. 14 సంవత్సరాల సిఎంగా చేసిన చంద్రబాబు విశాఖ స్టీల్ ప్యాక్టరీ పట్ల చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని వాటిని ఉపసంహరించుకోవాలని కోరారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు మర్రాపు సూర్యనారాయణ , కెవిబి ప్రసాద్, డి హరినాధ్, ఐఎఫ్‌టియు నాయకులు ఎ రవిచంద్ర, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం రామకృష్ణ, ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎం వెంకటరెడ్డి, టియుసిఐ నాయకులు మరీదు ప్రసాద్, జనసాహితీ నాయకులు దివి కుమార్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్‌కుమార్, నాయకులు కె దుర్గారావు, ఎం సీతారాములు, ఎ కమల, ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య, నాయకులు కెఆర్ ఆంజనేయులు, ఎం.సాంబయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు, నాయకులు యలమందరావు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఈ నెల 22న తెలంగాణ రాష్ట్రం షాద్ నగర్ పట్టణంలో గ్రీన్ గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన నేషనల్ ఆఫ్ స్టైల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్షిప్ పోటీల్లో కరాటే కోచ్ ఎంఎం నాయక్ ఆధ్వర్యంలో యునైటెడ్ సోటాకాన్ కరాటే డో ఇండియా విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. కాటా, కుమిటి విభాగాల్లో 17 ఈవెంట్లకు 17 గోల్డ్ మెడల్స్, ఐదు సిల్వర్ మెడల్స్, రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా సీనియర్ కోచ్ బెన్ని కుమార్, లిటిల్ ఏంజెల్, తపోవన్ ప్రిన్సిపాళ్లు ఏలేశ్వరం, శ్రీనివాస్, ఎం సుధీర్, ఇన్స్టక్టర్ మంగా హుస్సేన్ విజేతలను అభినందించారు.

మున్సిపల్ కార్మికులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో వీధులను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్న మున్సిపల్ కార్మికులు అనారోగ్యాన బడితే సమాజానికి ఇబ్బందికర పరిణామాలు వస్తాయి అన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్య కార్యక్రమం కింద మున్సిపల్ సఫాయి కార్మికులను మెడికల్ చెక్ అప్ క్యాంపులు నిర్వహించారు. కార్మికులకు కావాల్సిన సౌకర్యాలను కలుగజేస్తూ సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. నందిగామ మున్సిపల్ కమిషనర్ చొరవతో నందిగామ మున్సిపల్ ఆఫీసులో ఏడుగురు ప్రభుత్వ వైద్యుల పరిశీలనలో 150 మంది మున్సిపల్ కార్మికులకు మెడికల్ చెకప్ లు చేశారు. మందులు పంపిణి చేశారు. జిల్లా అధికార ప్రతిని కేదార్నాథ్ శర్మ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముఖపాటి నరసింహారావు, ప్రభుత్వ ఒప్పంద పొరుగు సేవల రాష్ట్ర అధ్యక్షుడు కురగంటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెంలో అభివృద్ధి పనులు: కొలికపూడి

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రధాన రహదారి పక్కా డ్రైన్ సిస్టం వెంటనే చేపడతామని తిరువూరు ఎమ్మెల్యే కే శ్రీనివాస్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల ప్రతిభను ప్రజలకు వివరించేదానిలో భాగంగా, సచివాలయం వద్ద బహిరంగ సభ ఏర్పాటయింది.సర్పంచ్ కోట పుల్లమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ఐదేళ్ల జగన్ పాలనలో అభివద్ధి శూన్యమని అన్నారు. వేదిక సాక్షిగా వచ్చిన సమస్యలపై స్పందించారు. గాంధీ సెంటర్లో ప్రధానంగా బస్సు షెల్టర్ తో పాటు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పార్ధసారథి హెూటల్ నుండి తోటమూల వరకు డివైడర్ను ఏర్పాటుతో పాటు టౌన్ ను తలపించే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే పెండింగ్ లోఉన్న రెండు ఐసిడిఎస్ కేంద్రాల నిర్మాణ పనులను పూర్తి చేస్తామని చెప్పారు. లింగాల గొల్లపూడి రహదారి పునరుద్ధరణకు శ్రీకారం చుడతం అన్నారు. కనుమూరు నుండి మార్కెట్ యార్డు మీదగా కట్టలేరుపై లో బ్రిడ్జి తో పాటు వినతి, కట్టలేరు వంతెన నిర్మాణం, గతంలో జీఎస్పీతో ఏర్పాటు చేసిన రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, తదితర అంశాలను ఎమ్మెల్యే ముందు ఉంచగా, ప్రతిదీ చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ రాజేశ్వరరావు, రేగళ్ల వీరారెడ్డి, తహసిల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి, ఎంపీడీవో ఎం చెన్నయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరదల్లో నష్టపోయిన విద్యార్థులకు ఫీజు రద్దు చేయండి

- కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఎస్ఎఫ్ఐ నేతలు

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : విజయవాడ వరదల్లో నష్టపోయిన విద్యార్థులకు ఫీజులు రద్దు చేయాలని, విద్యా రంగ సమస్యల పరిష్కరించాలని, ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వంద రోజులు కాలంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా మంచి ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నించారు. గత సంవత్సరం పెండిగ్ లో ఉన్న 300 కోట్ల వసతి, విద్య దీవెన విడుదల చేయాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం అనేక హామీలు తల్లికి వందనం అని, విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్ ఇస్తామని, జీవో నంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చారని వెంటనే ఆ హామీలన్నీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు నెలకు కనీసం 3వేలకు పెంచాలని, అదేవిధంగా నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలి ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరద ప్రాంతాల్లో పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బట్టలు ఉచితంగా అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వరద బాధితుల కోసం విద్యార్థుల నుంచి ప్రజల నుంచి కోట్ల రూపాయలు సహాయ నిధి వసూలు చేస్తున్నారు కానీ బాధితులకు తగిన సహాయం చేయడం లేదని విమర్శించారు. వరదల్లో మునిగిపోయిన స్కూల్స్, హాస్టల్, కళాశాలల్లో తరగతి గదులు, ల్యాబ్స్, వాష్ రూమ్స్, వాటర్ ట్యాప్ లు పడయ్యాయని ఉపాధ్యాలు, విద్యార్థులే శుభ్రం చేసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రిపేరు చేయడానికి నిధులు కేటాయించలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు గోపి నాయక్, సిహెచ్ వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు కుమారస్వామి, మాధవ్, జ్వలిత, కుమార్ నాయక్, అవినాష్, శశికళ, పూజిత, మోహన్ కష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు శ్రీనిధి టెక్నో స్కూల్ విద్యార్థులు వైజాగ్ లోని ఆంధ్ర యూనివర్సిటీలో టెక్కీ బాట్ సంస్థ జాతీయస్థాయిలో నిర్వహించిన వ్యవసాయ రంగంలో రోబోలు, ఎలక్ట్రానిక్‌పై ఆధారపడిన భారత టెక్‌లో పాల్గొన్నారు. దీనిలో తమ విద్యార్థులు తొమ్మిది విభిన్న ప్రాజెక్టులు అందించినట్లు ప్రిన్సిపల్ ఆర్ వెంకట నారాయణ తెలిపారు. భవిష్యత్తులో యువ శాస్త్రవేత్తలుగా తయారు కావడానికి ఇది ఒక మంచి వేదికని ప్రిన్సిపల్ అన్నారు. ఈ కార్యక్రమనికి విద్యార్థులతో పాటు హయ్యర్ ఇన్ చార్జ్ పిడి సునీల్ , ల్యాబ్ ఇన్ చార్జ్ నాగరాజు, గోపాలకష్ణ , రేఖ, రత్నకుమారి పాల్గొన్నారని ప్రిన్సిపల్ చెప్పారు.

ముంపునకు గురైన ఆటోలకు రూ.25 వేలు ఇవ్వాలి

ఎంఎల్ఎకు సిటీ ఆటో సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ వినతి

ప్రజాశక్తి-విజయవాడ: వరద ముంపుకు గురై దెబ్బతిన్న ఆటోలకు రూ.25 వేలు పరిహారం చెల్లించాలని విజయవాడ సిటీ ఆటో సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుకు సోమవారం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ బుడమేరు వరద నీటిలో మునిగిపోయి వేలాది ఆటోలు దెబ్బతిన్నాయని అన్నారు. దీని వలన ఆటోలు దేనికీ పనికి రాకుండా పోయాయని అన్నారు. ఆటోలను రిపేరు చేయించాలంటే ప్రతి ఆటోకు రూ.15 వేల నుంచి 40 వేల వరకు ఖర్చు పెట్టాల్సి వస్తోందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆటోలకు పరిహారాన్ని రూ. 25 వేలకు పెంచాలని కోరారు. ఫుల్ ఇన్సూరెన్స్ ఉన్న ఆటోలకు ఫుల్ ఇన్సూరెన్స్ క్లైమ్ చేయాలని కోరారు. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేని ఆటోలకు రూ. 20 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఆటోఫైనాన్స్ ప్రభుత్వం, ప్రయివేటు మూడు నెలల పాటు మారిటోరియం ప్రకటించాలని కోరారు. ఆటో రిపేర్లు వారం రోజుల్లో చేయాలని కోరారు. ఎన్యుమరేషన్ చేయని ఆటోలకు ఎన్యుమరేషన్ చేయాలని కోరారు.నాయకులు విన్నవించిన దానిపై ఎమ్మెల్యే బొండా మాట్లాడుతూ..ఆటోలు పూర్తిగా మునిగిపోయి, దెబ్బతిన్న విషయం నిజమేనని అన్నారు. ఆటో కార్మికులకు తమవంతుగా న్యాయం చేస్తానని అన్నారు. ఇన్సూరెన్స్, ఫైనాన్స్, ఆటో రిపేర్ చేసే కంపెనీలతో సమావేశం నిర్వహించి, యూనియన్ నాయకులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలని డి.టి.సికి ఎమ్మెల్యే ఫోన్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె. దుర్గారావు, ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం ఐఎఫ్‌టియు అధ్యక్షులు దాది శ్రీనివాసరావు, టి.ఎన్. టి. యు కార్మిక సంఘాల సెంట్రల్ సిటీ అధ్యక్షులు గరిమెళ్ళ చిన్న, ఎఐసిసిటియు జిల్లా నాయకులుయం. ఈశ్వర్, ఐ.ఎఫ్. టి. యు ఆటో సంఘం నగర ప్రధాన కార్యదర్శి ఆర్. కనకారావు, పరమేశ్వర ఆటో సంఘం జిల్లా నాయకులు కె. పరమేశ్వరరావు, సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు ఎం. హనుమంతరావు, ఎస్.కె దుర్గావళి, డి.కోటయ్య, ఐఎప్‌టియు జిల్లా నాయకులు ఎ. రవిచంద్ర, ముని శంకర్, టిఎన్టియుసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.